## వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామ స్వామివారి ఆలయంలో వైభవంగా శ్రీరామపట్టాభిషేకం



**తిరుమల పెన్ పవర్ జూలై 31 :** వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామస్వామి వారి ఆలయంలో గురువారం ఉదయం 11 - 12 గం.ల వరకు శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాతంతో స్వామి వారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్ర నామార్చన నిర్వహించారు. తరువాత యాగ శాల పూజ, ఉదయం 6.30 గంటలకు స్నపన తిరుమంజనం జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు విశేషంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ఊంజల్ సేవ, రాత్రి 8 గంటలకు గరుడ వాహనంపై శ్రీపట్టాభిరాముడు విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ ఈవో వరలక్ష్మి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.


# పెన్ పవర్

వై.ఎస్.ఆర్. కడప

అన్నమయ్య జిల్లా






# సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

## ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎస్పీ..

జమ్మలమడుగు, పెన్ పవర్ జూలై 31: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకరోజు పర్యటనలో భాగంగా ఆగస్టు 01 వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు మండలంలో పర్యటనకు సంబంధించి పగడ్బందీ ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, ఏపీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, తెలుగుదేశంప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు శాసనసభ్యులు చిదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తదితరులు పర్యవేక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జమ్మలమడుగు మండలం గూడెం చెరువులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పథకంలో భాగంగా ఆగస్టు 01 తేదీన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో వివిధ రకాల కేటగిరీల వారీగా వైఎస్ఆర్ కడప జిల్లా జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 1తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ స్కీమ్ పంపిణీలో మొత్తం 259131 మంది లబ్ధి దారులకు రూ.112.31 కోట్లు పంపిణీ జరగనుంది.



### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లును

## పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరు



**జమ్మలమడుగు పెన్ పవర్ జూలై 31 :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 1న జమ్మలమడుగు మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లపై గురువారం అధికారులతో కలిసి గూడెం చెరువు గ్రామాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. పర్యటన ఎరపట్ల జిల్లా కలెక్టర్‌తో కలిసి.. గూడెం చెరువు గ్రామంలోని పెన్షనర్ల కుటుంబ సభ్యులతో మాట్లాడి.. వారి జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్న జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వర్లు, కమలా పురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తదితరులు. గూడెం చెరువు గ్రామంలో టిడ్కో కాలనీ ఎదురుగా ఉన్న ఖాళీ మైదానంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి పాల్గొనే ప్రజావేదిక సభ ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ సెక్యూరిటీ, నిర్వహణ తదితర అంశాలపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. అనంతరం ముఖ్యమంత్రి నిర్వహించే పార్టీ కేడర్ సమావేశం కోసం నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలును చేరుకుని.. అక్కడ భద్రతా ఏర్పాట్లపై అధికారులు, నాయకులకు జిల్లా కలెక్టర్ సూచనలు ఇచ్చారు. అంతకుముందు ముద్దనూరు రోడ్డులోని అంబవరం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పక్కన ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను పరిశీలించి, ఆర్ అండ్ బి, పీఆర్ ఇంజనీర్లకు పలు సూచనలు ఇచ్చారు. నాయకుల లైన్ అప్ కోసం భారీ కేడ్ల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్టీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్ర మోహన్, చిన్నయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు రెడ్డి, పర్యాటక శాఖ, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్డబ్ల్యూఎస్, పీఆర్, పోలీస్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

### అన్నా కేంటీన్ల నిర్వహణ

## సక్రమంగా జరగాలి

ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెంచాలి : ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

చిత్తూరు కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ విద్యాధరి



**చిత్తూరు, పెన్ పవర్ జూలై 31 :** పీ4 కార్యక్రమంలో మార్గదర్శులు స్వచ్ఛందంగా భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర సెక్రటేరియట్ నుండి పీ4 కార్యక్రమం, ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, పారిశుద్ధ్యం, బహిరంగ ప్రదేశాలలో మహిళలకు రక్షణ, మాదకద్రవ్యాల నిర్మూలన, తదితర అంశాలపై వివిధ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ విద్యాధరి. తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మార్గదర్శకులపై ఎటువంటి ఒత్తిడి చేయకుండా వారికి వారే స్వచ్ఛందంగా పీ4 కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపట్ల ప్రజల సంతృప్తి స్థాయిపెంచేలాపనిచేయాలన్నారు. అన్నా కేంటీన్ల ను నిర్దేశించిన సమయంలో తెరిచి నాణ్యమైన ఆహారం అందించడంతోపాటు, అన్నా క్యాంటీన్ల ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలూ, పట్టణాలలో సంపూర్ణ పారిశుద్ధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పీ4 కార్యక్రమంలో మార్గదర్శులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా పాల్గొనేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ సేవల పట్ల ప్రజలలో సంతృప్తి స్థాయి పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్నా కేంటీన్ల నిర్వహణలో ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఓ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

### లైంగిక వేధింపులతో...

## తహసిల్దార్‌ను సస్పెండ్ చేసిన కలెక్టర్


తిరుపతి, పెన్ పవర్ జూలై 31 : వాకాడు తాసిల్దార్ మీద వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణ మీద పేపర్లో వచ్చిన కథనాలను, వాట్సాప్, సోషల్ మీడియాలో వీడియో లు రావడం జరిగింది. సదరు మహిళా విఆర్ఓ కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఇవన్నీ పరిగణలోకి తీసుకొని తాసిల్దారును జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడం జరిగింది. ఈ సంఘటనపై విచారణ అధికారగా లీగల్ సెల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్‌ని నియమించడం జరిగింది.

### పీ4 కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపులో

# పురోగతి తీసుకువస్తాం

**- ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**





**అనంతపురం, పెన్ పవర్ జూలై 31 :** ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం అన్నదాత సుఖీభవ కార్యక్రమంపై సూచనలు, స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, గంజాయి, డ్రగ్స్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్ కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపులో పురోగతి తీసుకువస్తామన్నారు. జిల్లాలో మార్గదర్శుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. సానుకూల ప్రజా అవగాహన కింద నగరంలో శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ, వాహనాల తరలింపు, ఇతర అంశాలపై శ్రద్ధ పెట్టడం జరిగిందని తెలిపారు. ఇంతకుముందుకంటే శానిటేషన్ కార్యక్రమంలో మరింత పురోగతి తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ అశోక్ కుమార్, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ రెడ్డి, హెచ్.ఎన్.ఎస్.ఎస్ ఎస్ఈ రాజాస్వరూప్ కుమార్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకాన్ని పకడ్బందీగా చేపట్టాలి

**పి4 లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, పెన్ పవర్ జులై 31 :** నంద్యాల జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకాన్ని పకడ్బందీగా చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్, అన్నదాత సుఖీభవ, స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ మరియు నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని, ఈ కార్యక్రమ నిర్వహణను అధికారులు పకడ్బందీగా చేపట్టేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఆగస్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రారంభించడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో ఈ కార్యక్రమానికి సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టే పి4, కార్యక్రమానికి సంబంధించి మార్గదర్శకులు దారిద్రరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఆగస్టు 15 కల్లా నిర్ణీత లక్ష్యాలను అధికమించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# టిటిడి పాఠశాలల్లో ముగిసిన సద్గమయ శిక్షణా తరగతులు



**తిరుపతి పెన్ పవర్ జూలై 31 :** తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్తంగా ఆగష్టు 28 నుండి 31వ తేదీ వరకు నిర్వహించిన సద్గమయ శిక్షణ తరగతులు ముగిశాయి. తిరుపతి, తిరుమలలోని టిటిడికి చెందిన 1. తిరుపతిలోని ఎస్.జీ.ఎస్. హైస్కూల్, 2. ఎస్వీ ఓరియంటల్ హైస్కూల్, 3. ఎస్వీ హైస్కూల్, 4. ఎస్.కె.ఆర్.ఎస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ , 5. ఎస్వీ బాలికల పాఠశాల, 6. తాటితోపులోని ఎస్.కె.ఎస్. హైస్కూల్, 7. తిరుమలలోని ఎస్వీ హైస్కూల్‌లలో చదువుతున్న 8, 9, 10 తరగతుల విద్యార్థులకు సద్గమయ శిక్షణ తరగతులు నిర్వహించారు. దాదాపు 70 మందిఎంపిక చేయబడ్డ అద్యాపకులచే శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ తరగతులలో విద్యార్థులకు భక్తి భావం, భగవద్గీత, మానవీయ కోణం, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, క్విజ్, సింహావలోకనం, విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు, మన సంస్కృతి - సాంప్రదాయాలు తదితర అంశాలపై విశ్లేషనాత్మకంగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యువతా





మేల్కోండి ... మీ శక్తిని తెలుసుకోండి...జీవన వికాసం, నిజమైన వ్యక్తిత్వం అంటే...! మానసిక శక్తులు - స్వామి వివేకానంద, దృఢ సంకల్పాలు, కనిపించే దేవతలు, అవరోధాలే అవకాశాలు, వ్యక్తిత్వ వికాస కథలు, శ్రీరామకృష్ణ పరమహంస - నీతి కథ రత్నములు, బుద్ధి వికాసం, సక్సెస్ ఆఫ్ స్టూడెంట్స్, తదితర పుస్తక ప్రసాదాలను విద్యార్థులకు అందించారు. టిటిడి పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న దాదాపు 1500కు పైగా విద్యార్థులకు సద్గమయ శిక్షణ తరగతులు నిర్వహించారు.

## గండికోట అడ్వెంచర్స్ కోసం అకాడమీలో సమావేశం



**జమ్మలమడుగు పెన్ పవర్ జులై 31 :** జమ్మలమడుగు మండలం గండికోట అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీ నందు జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, ఏపీ పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు శాసనసభ్యులు ఆది నారాయణ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ విలేకరుల సమావేశంలో కమలా పురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ లిటరసీ క్లబ్ విజిట్, న్యాయ విజ్ఞాన సదస్సు




**కడప పెన్ పవర్ జులై 31 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ లీగల్ లిటరసీ క్లబ్ ను విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ లిటరసీ క్లబ్ లో ఉన్నటువంటి న్యాయ సంబంధిత పుస్తకములను, కంప్యూటర్ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి, రాజ్యాంగము, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఎన్ డి పి ఎస్ చట్టము, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలి, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024 వివరించారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## "ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహం పరిశీలన..

**కడప పెన్ పవర్ జులై 31 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు గౌరవ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కడప నగరంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహమును, ప్రభుత్వ పరిశీలన గృహమును విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. పరిసరాలను, జీవన పరిస్థితులు, భద్రత మరియు భద్రత ఆరోగ్యం, పరిశుభ్రత ఆహారం మరియు మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించాలి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, పిల్లలకు అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024 వివరించారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము మొదలు అంశాలపై అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహము, ప్రభుత్వ పరిశీలన గృహం సూపర్ ఇండెంట్, వైద్యాధికారిణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### జిల్లాకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సభ్యులు బి.పద్మావతి రాక

**బాలల హక్కులు, బాల్య వివాహాలపై సంబంధిత అధికారులతో కలెక్టరేట్లో సమీక్ష**

**స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి వి.లీలావతి దేవి**

**నంద్యాల, పెన్ పవర్ జూలై, 31 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు బి.పద్మావతి జిల్లాలో విచ్చేయనున్నట్లు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి వి.లీలావతి దేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆగస్టు 1న మధ్యాహ్నం రెండు గంటలకు కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో బాలల హక్కులు, బాల్య వివాహాలపై గిరిజన, బీసీ, సాంఘిక వసతి గృహ అధికారులు, సహాయ వసతి గృహ అధికారులు, సిడిపిఓలు, డిసిపిఓ, డిసిపియూ సిబ్బంది, వన్ స్టాప్ సెంటర్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్





**ప్రొద్దుటూరు పెన్ పవర్ జూలై 31 :** ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ నందు గుర్తుతెలియని వ్యక్తి ఎర్రగుంట్ల పరిదిలో రైలు ప్రమాదంలో మరణించగా మృతదేహాన్ని మార్చురీ నందు ఉంచగా అంతిమ సంస్కరణలు చేయడానికి నాలుగు రోజులు గడిచిన బందువులు ఎవరు లేకపోవడంతో ఎర్రగుంట్ల రైల్వే పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు సాయంత్రం 05:30 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, సురేష్, ప్రసన్న కుమార్,పవన్ సాయి మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన లిలిఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము. 82972 53484,9182244150.

## విజయవాడ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఘనంగా ముగిసిన "అష్టబంధన మహాసంప్రోక్షణ"





**తిరుమల పెన్ పవర్ జులై 31 :** విజయవాడ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న "అష్టబంధన మహా సంప్రోక్షణ" కార్యక్రమం గురువారం ఉదయం 11.25 నుండి 12.24 గంటల వరకు మహాసంప్రోక్షణతో ఘనంగా ముగిసింది. ఉదయం 7.30 గంటలకు మహా పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఉదయం 11.25 గంటలకు తులాలగ్నంలో కళావాహనం, ప్రథమ కాలార్చనము, మహా సంప్రోక్షణ, అక్షతారోహణ, బ్రహ్మ ఘోష తదితర కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆగమ సలహాదారు శ్రీ భావనారాయణ చార్యులు, కంకణ బట్టర్ మురళీకృష్ణ స్వామి అయ్యంగార్, ఇంజనీరింగ్ అధికారులు నాగభూషణం, సురేంద్రనాథ్ రెడ్డి, జగన్మోహన్, సూపరింటెండెంట్ మల్లికార్జున, టెంపుల్ ఇన్స్పెక్టర్ లలితా రమాదేవి అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రత్యేక గుర్తింపు

### - హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

### - జాతీయ చైర్మన్ డాక్టర్ పి.ప్రసన్నకుమార్



**కడప పెన్ పవర్ జులై 31 :** కడప జిల్లా పట్టు పరిశ్రమ శాఖలో ఉత్తమమైన సేవలు చేసి సహ ఉద్యోగుల ప్రజల మన్ననలను పొంది. పదవి విరమణ సందర్భంగా జిల్లా పట్టు పరిశ్రమ అధికారి అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి ని మన నేషనల్ చైర్మన్ డాక్టర్ తాళ్లూరి ప్రసన్నకుమార్ ఆదేశాల మేరకు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కుటుంబ సభ్యుల తరపున రాయలసీమ హెచ్ఆర్పిసిఐ చైర్మన్ నేసే జాన్ పాల్, పులివెందుల వైద్య విభాగం అధ్యక్షురాలు కల్లూరు పావని శాలువా మరియు మెమొంటోతో సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించడం, అలాగే హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏపీ మరియు తెలంగాణ రీజినల్ డైరెక్టర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, కడప అన్నమయ్య జిల్లాల చైర్మన్ డేవిడ్ కళ్యాణ్ రాజు కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు అంకిరెడ్డి మేరీ, జిల్లా వైద్యపీ భాగం అధ్యక్షురాలు అప్పల రెడ్డి సింధు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

## వైవీయూలో ప్రశాంతంగా ముగిసిన ఇంటర్వ్యూ





**కడప పెన్ పవర్ జులై 31 :** వైవియూలో ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కోసం ఇంటర్వ్యూలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ ఆచార్య టి శ్రీనివాస్ మార్గదర్శకంలో ఇంటర్వ్యూలు కొనసాగాయి. సైన్స్ విభాగ డీన్ ప్రొఫెసర్ ఏజీ దాము, తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ వైరాలజీ ప్రొఫెసర్ జి నరసింహ, మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం. సుబోష్ చంద్ర, ప్రొఫెసర్లు ఆచార్య డి. విజయ రాఘవ ప్రసాద్, ఆచార్య ఎల్. వీరాంజనేయ రెడ్డి, ఆచార్య డి విజయలక్ష్మి ఇంటర్వ్యూ నిర్వహించారు. వైవియూ కుల సచివులు ఆచార్య పి పద్మ పర్యవేక్షించారు. ఇంటర్వ్యూలలో మైక్రో టీచింగ్, పీహెచ్డీ, నెట్, సెట్ అర్హత గల ప్రతిభావంతులను గెస్ట్ ఫ్యాకల్టీగా ఎంపిక చేస్తామని వారు తెలిపారు. ప్రిన్సిపల్ కార్యాలయ సూపరింటిండెంట్ కె.శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు.

## కడప "పురుషుల కేంద్రకారాగారం, ప్రత్యేక మహిళ కేంద్ర కారాగారం విజిట్"



**కడప పెన్ పవర్ జూలై 31 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి యామిని వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు "పురుషుల కేంద్రకారాగారము కడప మరియు ప్రత్యేక మహిళ కేంద్ర కారాగారము లను విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జైలు పరిసరాలను, వసతి గదులను, వంటగదిని, టాయిలెట్స్ లను, రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఖైదీలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో "పురుషుల కేంద్ర కారాగారము, మహిళ కేంద్ర కారాగారము సూపరింటెండెంట్ లు




మరియు ఖైదీలు పాల్గొన్నారు. అనంతరం జైలులో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ ల సందర్శించడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదుల విధులను వివరించడం జరిగింది. లీగల్ ఎయిడ్ బాక్సులను పరిశీలించడం జరిగింది.

## రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు "అనంత కృతజ్ఞత" ఆత్మీయ సత్కారం...





**అనంతపురం పెన్ పవర్,జులై 31 :** ప్రభుత్వ సర్వీస్ కాలంలో దశాబ్దాల కాలంగా విశిష్ట సేవలు అందించి నేడు పదవి విరమణ చేసిన వివిధప్రభుత్వ ఉద్యోగులకుఆత్మీయ సన్మాన సభా కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్లో జరిగిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగాపదవివిరమణ చేసిన ఉద్యోగులకు తొలుత ఇన్చార్జి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంఇంచార్జ్ కలెక్టర్ మాట్లా డుతూ పదవి విరమణ చేసిన ప్రతి ఉద్యోగి తమ భావి జీవితం ఆనందంగా గడపాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ శాఖల్లో ప్రభుత్వవిధులు నిర్వర్తించి ఈ రోజు పదవి విరమణ పొందిన 15 మంది ఉద్యోగస్తుల సేవలను గుర్తించి ఒక మంచి వాతావరణం లో జిల్లాప్రభుత్వ యంత్రాంగం తరపున ఆత్మీయ సత్కారం కార్యక్రమం నిర్వహించడంఎంతో హర్షణీయం అని అన్నారు. ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి గా ఉంటుందని తెలిపారు. పదవి విరమణ తర్వాత ఉన్న శేష జీవితాన్ని తమకుటుంబ సభ్యుల మధ్యనసుఖసంతోషాలతో గడపాలని సూచించారు. అలాగే పదవి విరమణ అనంతరం సమాజ సేవకు దోహదపడాలనిఆకాంక్షించారు. ప్రస్తుత ఉద్యోగులకు పదవి విరమణ ప్రయోజనాలు పొందేం దుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు ఎంతో అంకితభావంతో ఆయాప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు సేవలు అందించి ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన కార్యక్రమాల్లో తమ వంతుగా విధులతో భాగస్వాములై శ్రమించి ఆ కార్యక్రమాలన్నీ విజయవంతం చేయుటకు కృషి చేసి నందుకు ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగావారికి కృతజ్ఞతలు తెలిపారు. డి ఆర్ ఓ మరియు అసిస్టెంట్ కలెక్టర్ కూడా రిటైర్డ్ ఉద్యోగుల సేవల గురించి మాట్లాడారు. భవిష్యత్ కాలంలో ఆయురారోగ్యాలతో తమ ఆశయాలను లక్ష్యాలను నెరవేర్చుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఆ తర్వాత పలువురు పదవి విరమణ చేసిన ఉద్యోగులు మాట్లాడుతూ తమ వృత్తి ధర్మంలో చేసిన సేవలను గుర్తించి ఈరోజు గౌరవ ప్రదంగా ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతృప్తినిచ్చి ఆనందంగా ఉందని తమ భావాలనువ్యక్తం చేసిజిల్లా



యంత్రాంగంనకు ధన్య వాదాలు తెలిపారు. అనంతరం పదవి విరమణ చేసిన ఉద్యోగులనుఅభినందిస్తూ వారికి శాలువాలు కప్పి మెమెంటోజ్ఞాపికతో పాటు మొక్కను అందజేసి వాటిని సంరక్షించాలని తెలిపారు. అలాగే పదవి విరమణ చేసిన ఆయా కుటుంబాలతో ఫోటో సెషన్స్ కార్య క్రమం జరిగింది. చివరిగా జిల్లాను హరిత అనంత గా తీర్చి దిద్దేందుకు తమవంతుగా కృషిమని కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోలా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, కలెక్టరేట్ ఏ.ఓ. అలెగ్జాండర్ వివిధ శాఖల అధికారులు పదవి విరమణ చేస్తున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు మరియు వారి శ్రేయోభిలాషులు,మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## మనం చేసే తప్పుల పర్యవసానాల గురించి మనం ఎప్పుడైనా ఆలోచించామా?

### సేకరణ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి పెన్ పవర్



**కడప పెన్ పవర్ జులై 31 :** బొగ్గా లేక చందనమా చాలా కాలం క్రితం, ఒక వ్యక్తి తన జీవితమంతా సంతోషంగా గడిపి, అంతిమ సమయం దగ్గర పడిందని భావించి, ముసలితనంలో తన కొడుకును పిలిచి, " కుమారా!, నేను నా జీవితమంతా ప్రపంచానికి చదువు చెప్పడానికే అంకితం చేసాను. ఇప్పుడు, నా చివరి క్షణాలలో ఒక ముఖ్యమైన విషయం చెప్పాలనుకుంటున్నాను", అన్నాడు. దానితో కుమారుడు జాగ్రత్తగా చూస్తూ, తన తండ్రి ఏమి చెప్పబోతున్నాడా అని ఆసక్తిగా విన్నాడు. తండ్రి, " ముందు వెళ్ళి ముందు ఒక బొగ్గు ముక్కను, ఒక గంధం ముక్కను తీసుకురా" అని అన్నాడు. కొడుకుకు ఇది చాలా వింతగా అనిపించింది, కానీ తండ్రి మాట కాదనలేక బొగ్గు, గంధపు ముక్కలను తీసుకురావడానికి బయలుదేరాడు. వంటగదిలోకి వెళ్ళాడు, అక్కడ అతనికి పెద్ద బొగ్గు ముక్క సులభంగా దొరికింది. అతను దానిని తన చేతిలోకి తీసుకుని, తరువాత తన ఇంటి పెరట్లోని తోటలోకి వెళ్ళాడు, అక్కడ ఒక చిన్న చందనం చెట్టు ఉంది. ఒక చేతిలో బొగ్గు ఉండడంతో, మరో చేత్తో ఆ చెట్టు నుండి చిన్నగంధపు చెక్క ముక్కను తెంచుకున్నాడు, రెండు వస్తువులను తీసుకొని తన తండ్రి వద్దకు తిరిగి వచ్చాడు.


కొడుకు చేతుల్లో ఉన్న రెండు వస్తువులను చూసిన తండ్రి, "రెండు వస్తువులను నేలపై పెట్టు" అన్నాడు. కొడుకు తండ్రి చెప్పినట్లే చేసి చేతులు కడుక్కోవటం కోసం బయలు దేరాడు. ఇది చూసిన అతని తండ్రి అతన్ని ఆపి, " కుమారా, నీ చేతులు రెండూ చూపించు" అన్నాడు. కొడుకు తన రెండు చేతులను తండ్రి ముందు ఉంచినప్పుడు, అతని తండ్రి," నువ్వు ఒక చేతిలో బొగ్గు, మరొక చేతిలో చందనం పట్టుకున్నావు కదా, నీ రెండు చేతుల్లో ఏమైనా తేడా గమనించావా?" అని అడిగాడు. "అవును, బొగ్గు వల్ల ఒక చెయ్యి మురికిగా అయిపోయింది. కానీ, మరో చెయ్యి చందనం పరిమళాన్ని వెదజల్లుతోంది" అని సమాధానం చెప్పాడు కొడుకు. అప్పుడు తండ్రి అతనిని ఇలా అడిగాడు, "దీనిని బట్టి నీకు ఏమి అర్థమైంది?" కానీ కొడుకు సమాధానం చెప్పలేక, అయోమయంగా చూస్తూ, గందరగోళానికి గురయ్యాడు. అప్పుడు తండ్రి, "చూడు నాయనా! నువ్వు ఈ చేత్తో బొగ్గు పట్టుకోవడం వల్ల అది నల్లబడింది. బొగ్గు పడేసిన తర్వాత కూడా ఆ మసి నీ చేతికి అంటుకుని ఉండిపోయింది. అలాగే మనం చేసిన తప్పుడు పనుల ప్రభావం కూడా ప్రతికూల ఆలోచనలు, అసూయ, ద్వేషం, అహం, స్వార్థం, కోపం, అపరాధం మొదలైన వాటి రూపంలో మన హృదయంపై, మనస్సుపై శాశ్వతంగా ముద్ర వేస్తుంది. ఈ ముద్రలు మన ఆలోచనలను పరిమితం చేస్తాయి. మన జీవితం ఎల్లప్పుడూ ఈ ముద్రల చుట్టూ మాత్రమే తిరుగుతూ ఉంటుంది. మనం ఈ ముద్రల చేతిలో తోలుబొమ్మలుగా మిగిలిపోతాం. అప్పుడు తండ్రి తన కొడుకు చందనం పట్టుకున్న మరో చేతిని చూపిస్తూ, "నీ చేతికి ఇంకా చందన పరిమళం ఉంది... చందనంలా మనం చేసే చిన్నపాటి పుణ్యం, మంచి పనులు కూడా మనకు, మన ప్రియమైనవారి జీవితాలకు సువాసనను ఇస్తాయి" మతం, గ్రంథాలు, మార్గదర్శి, మనస్సాక్షి – ఇవి ఏవీ కూడా చెడు విషయాలను ఎన్నటికీ అంగీకరించవు. తప్పు – ఒప్పుల కర్మల పరీక్ష ఇదే.

**దాజీ**

**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**

### మహిళా భక్తురాలిపై దాడిచేసిన

## వ్యక్తిని అదుపులోకి తీసుకోవాలి




**పలమనేరు,పెన్ పవర్,జులై 31 :** మహిళా భక్తురాలిపై దాడిచేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకోవాలని గురువారం నాగులమ్మ దేవస్థానం కమిటీ సభ్యులు గంగవరం సి.ఐ.ప్రసాద్‌ను కోరారు. ఇదే విషయాన్ని బుధవారం డీఎస్పీకి కూడా పిర్యాదు చేశామని,కావున వెంటనే నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారణ చేసి భక్తులకు న్యాయం చేయాలని సభ్యులు కోరారు. విలువైన ఆస్తులను,భక్తులను కాపాడాలని కోరామన్నారు. సి.ఐ.ప్రసాద్ మాట్లాడుతూ లీగల్ ఒపీనియన్ తీసుకొని,దానిప్రకారం చర్యలు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పుగలెంది, సుధాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు శరవణ కుమార్,గేట్ వంశీ జగన్,ప్రసాద్, శ్రీను, వి.హెచ్.పి.సిద్దయ్య, సత్యసప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### అన్నా క్యాంటీన్ ఆరోపణలపై

### మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ పరిశీలన





**కావలి పెన్ పవర్ జూలై 31 :** రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మరల తిరిగి అన్న క్యాంటీన్ ను పున్న ప్రారంభించడం జరిగింది. మొదటిలో కొంత నాణ్యత కనిపించినప్పటికీ రాను రాను గ్రామీణ నాణ్యత లోపించినట్లు సమాచారం ఆ విధంగానే కావలి పట్టణంలో ఉన్న అన్నా క్యాంటీన్ మీద ప్రజలు కొన్ని ఆరోపణలు చేసినప్పటికీ స్పందించిన కావలి మున్సిపల్ కమిషనర్ గురువారం రాత్రి అన్నా క్యాంటీన్ పరిశీలించారు. ప్రజలపై వచ్చిన ఆరోపణలు సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ భోజనం చేస్తున్న ప్రజలతో కొద్దిసేపు మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆహారం కొరతయితే ఎక్కువ ఇండెంట్ పెట్టుకోవాలని సూచించారు.

### ప్రజలపై భారం పడే స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి





**పలమనేరు,పెన్ పవర్, జులై 31 :** రాష్ట్రప్రభుత్వం ప్రజలపై భారీ స్థాయిలో భారం మోపడానికి స్మార్ట్ మీటర్లు పెడుతున్నదని దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని జిల్లా సీపీఎం కార్యదర్శి వాడ గంగరాజు అన్నారు. గురువారం పలమనేరు మున్సిపల్ పరిధిలోని నీలకుంట నందు సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వాడ గంగరాజు మాట్లాడుతూ..గత ప్రభుత్వం ఆదాని మీటర్లు పెట్టడానికి సెకీ ఒప్పందం చేసుకున్న సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి మంత్రులు స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ మీటర్లు పెడితే పగలగొట్టండని ప్రచారం చేసిన నాయకులు నేడు అధికారంలోకి వచ్చిన వెంటనే అదే సెకీ ఒప్పందాన్ని కొనసాగిస్తూ వేగంగా స్మార్ట్ మీటర్లు పెట్టడం దారుణమన్నారు.స్మార్ట్ మీటర్ల వలన ప్రజలను మూడు స్లాబ్లుగా విభజించి రేట్లు పెంచుతారని తెలిపారు. అదేవిధంగా ఐదు వేల రూపాయలు విలువ చేసే మీటర్లు ప్రజల దగ్గర నుంచి 14వేల రూపాయలు వసూలు ప్రక్రియ చేస్తున్నారని తెలిపారు. ఫోన్లు రీఛార్జ్ చేసే విధంగా కరెంటు బిల్లులు కూడా ఫోన్లో రీఛార్జ్ ముందుగా చేసుకోవాలని ఫోన్లో బ్యాలెన్స్ లేకపోతే కరెంటు కట్ అవుతుందని తెలిపారు. పేదలను చీకటిలో మార్చే పరిస్థితి నేడు ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. కార్పొరేట్ సంస్థ ఆదానికి లాభం చేకూర్చే విధంగా విద్యుత్ ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు.ప్రజలపై వేల కోట్లు భారంపడే స్మార్ట్ మీటర్లను ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే వ్యాపార సంస్థలకు పెట్టారని పెట్టినచోట వేల రూపాయల బిల్లులు వస్తున్నాయన్నారు. ఇంటింటికి పెట్టే ప్రక్రియ ప్రారంభించబోతున్నారని దీనిని మొదట్లోనే ప్రజలందరూ వ్యతిరేకిస్తే వెనక్కివెళ్తారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే గతంలో జరిగిన విద్యుత్ పోరాటం లాగా మరో విద్యుత్ పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా,పట్టణనాయకులు రాజా,జయంతి,హైదర్ వలీ,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

### మానవ అక్రమ రవాణా వ్యతిరేక చట్టాలపై

### అవగాహన పెంచుకోవాలి

**కావలి : పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) జులై 31 :** సమాజంలో మానవ అక్రమ రవాణా పై పటిష్టమైన చర్యలు తీసుకొని ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కావలి లోక్ అదాల సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. జలదంకి మండలం జమ్మలపాలెం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రం లో గురువారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈస్ఫూర్తితో మహిళలు చిన్నారులు ప్రమాదంలో ఉన్నప్పుడు 1098 మరియు 181 అదే విధంగా 112 లాంటి హెల్ప్ లైన్ సహాయంతో రక్షణ పొందాలని కోరారు. సమాజంలో ఎవరైనా ప్రలోభాలకు గురిచేసి బాలికలను అక్రమ రవాణాకు పాల్పడితే అలాంటి వారిపై శిక్షలు జరిమానాలు ఉంటాయని తెలిపారు.

## శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా సాగారు



**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

చిత్తూరు, పెన్ పవర్ జూలై 31 : శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని, మీ సేవలు చిరస్మరణీయమని ముఖ్య ప్రణాళిక శాఖలో 37 సంవత్సరాల సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందుతున్న బి.సాంబశివా రెడ్డి, సహాయ సంచాలకులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఘనంగా సన్మానించారు. గురువారం మధ్యాహ్నం డిఆర్‌డిఎ సమావేశ మందిరం నందు సహాయ సంచాలకులు బి.సాంబశివారెడ్డి వారి సతీమణిని జిల్లా కలెక్టర్ శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ 37 సంవత్సరాల పాటు అంకితభావంతో అందించిన సేవలను జిల్లా కలెక్టర్ మరియు ముఖ్య ప్రణాళిక శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కుటుంబ జీవితాన్ని



త్యాగం చేసి నిబద్ధత విధులు నిర్వహించడంలో, విధుల్లో చేరిన నాటి కాలంలో అప్పటి పరిస్థితులను తట్టుకొని కుటుంబానికి దూరంగా ఉంటూ విధులు నిర్వహించడం మామూలు విషయం కాదన్నారు. పదవి విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని తెలిపారు. మీ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని మీ కుటుంబ సభ్యులతో మీ యొక్క ఈ ప్రయాణం సుఖ సంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. పదవీ విరమణ తర్వాత కూడా మీరు ముఖ్య ప్రణాళిక శాఖలో సభ్యులేనని ఎలాంటి సమస్య వచ్చినా తమ సంప్రదించాలని సూచించారు. విధుల పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసేవారిని, ఆయన పనితీరు కింద స్థాయి ఉద్యోగులను మార్గదర్శకమని పేర్కొన్నారు. ముఖ్య ప్రణాళిక అధికారి మరియు ఇతర సిబ్బందితో ఉన్న అనుభవాలను జ్ఞాపకాలను పంచుకున్నారు. తన రిటైర్డ్ జీవితాన్ని ఆనందంగా ఆరోగ్యంగా గడపాలని వారు ఆకాంక్షించారు.

## అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం



**- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి, పెన్ పవర్ జులై 31 :** అమరావతిలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం అన్నదాత సుఖీభవ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రవేశపెట్టిందనీ, ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవం చేపట్టడం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నిర్వహణ కోసం సన్నద్ధం కావాలన్నారు. ఆగస్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించ నున్నారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 154807 మంది రైతులు అర్హత కలిగి ఉండగా, అందులో ఇప్పటివరకు 150161 మంది రైతుల ఈకేవైసి పూర్తి చేయడం జరగగా, 3114 మంది ఈకేవైసి రిజెక్ట్ కావడం జరగగా, 1532 మంది ఈకేవైసి పెండింగ్ ఉందని, ఈకేవైసి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అన్నదత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం ప్రకటించిందని, ఇందులో కేంద్రం ఇచ్చే 6 వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వనుందన్నారు.

ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుందని, మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2 న విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని, ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. అన్ని సచివాలయాల స్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో అన్నదత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల జాబితా ప్రదర్శించాలని, ప్రతి రైతుకు లింక్ షేర్ చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పోర్టల్, "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్‌లోని "మీ స్థితిని తెలుసుకోండి" ఎంపిక ద్వారా రైతులు అర్హత మరియు అనర్హత కారణాలను తనిఖీ చేయవచ్చన్నారు. ఎన్పిసిఐ లింక్ ఇనాక్టివ్ ఉన్న వారు యాక్టివ్ చేసుకోవాలని, ఆధార్ ను బ్యాంకు అకౌంట్ కు జత చేసుకోవాలని, ఈ ప్రక్రియ పెండింగ్ పనులను పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. అన్ని వర్గాల కౌలు రైతులకు రూ. 10000/- చొప్పున అక్టోబరు మరియు జనవరి నెలలలో రెండు విడతలుగా మొత్తం రూ. 20,000/- ఇవ్వనున్నారు అని తెలిపారు.

### మాజీ మంత్రి రామచంద్రయ్యని

## ప్రత్యేకంగా కలిసిన రాష్ట్ర పర్యాటక మంత్రి






**కడప పెన్ పవర్ జులై 31 :** వైయస్సార్ కడప జిల్లా పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ, టిడిపి నేత, సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ మంత్రి సి.రామచంద్రయ్యని వారి స్వగృహంలో ప్రత్యేకంగా కలిసిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ఈ సందర్భంగా సి. రామ చంద్రయ్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కాంక్షించిన మంత్రి దుర్గేష్ ఈ నేపథ్యంలో గతంలో ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను, అనుబంధాన్ని మీడియాతో పంచుకున్న మంత్రి కందుల దుర్గేష్. అనంతరం రాయలసీమలో ఉన్నతమైన ఆలోచనలకు దర్పణంగా నిలిచిన రాజకీయ నాయకుడు రామచంద్రయ్యని ప్రశంసించిన మంత్రి కందుల దుర్గేష్.



### మన్నవ విజయ కుమారి రెండవ వర్ధంతి సందర్భంగా

## పలువురి పేద విద్యార్థులకు స్కాలర్షిప్ వితరణ



**కావలి పెన్ పవర్ కావలి :** పట్టణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రవిచంద్ర సతీమణి మనవ విజయ కుమారి రెండవ జ్ఞాపకార్థం దినోత్సవం సందర్భంగా గురువారం కావలి వెంగళ రావు నగర్ లోని వారి స్వగృహం నందు ప్రముఖులు హాజరయ్యారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మనవ అభిమానులు మొదటగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. మనవ విజయ కుమారి జ్ఞాపకార్థంగా 12 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయలు చొప్పున మొత్తం 60 వేల రూపాయల స్కాలర్షిప్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఏఎంసి. చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు కమ్మవారి సేవా సంఘం బాధ్యులు గడ్డం శ్రీనివాసులు నాయుడు,ప్రోఫ్సర్ ఏవీ నాయుడు, మన్నవ రవిచంద్ర సోదరులు స్వర్గీయ మానవ చంద్రమౌళి తనయుడు మానవ యశ్వంత్ చౌదరి చేతుల మీదగా ఈ స్కాలర్షిప్‌ను అందజేయడం జరిగింది. అనంతరం భక్తులు మాట్లాడుతూ, రాష్ట్ర రాజకీయాల్లో మంచి విలువలు కలిగిన కుటుంబం నుంచి మన్నవ రవిచంద్ర వచ్చారని మొదటి కాలేజీ విద్యార్థి దశ నుంచి కూడా ఇప్పటివరకు కూడా తను తన కుటుంబ సభ్యులు తన సహోదరులు అందరు కూడా తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ, నీతి, నిబద్ధత, క్రమశిక్షణ, కలిగి విద్యార్థి దశ నుండి పార్టీలో చురుకుగా పాల్గొంటూ అంచ లంచెలుగా నాయకులుగా ఎదిగారు. గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆలపాటి రాజా, కోడెల శివప్రసాద్, హెూమ్ మినిస్టర్‌గా పనిచేయుచున్న దినాల్లో తను ఎంతోమందికి ఉద్యోగుల విషయం సమస్యలనూ రాజకీయంగా ఎంతోమందికి మంచి చేసిన వ్యక్తి అని ఈ విషయం ప్రజలకు తెలిసిందే, తెలుగు దేశం పార్టీకి ఎంతోమంది ఎమ్మెల్యేలు మంత్రులు వచ్చారు.

### ఎంవిఆర్ డిగ్రీకాలేజీలో

### బజాజ్ ఫిన్సర్వర్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్







**పలమనేరు, పెన్ పవర్, జులై 31 :** గంగవరం మండల కేంద్రంలోని ఎంవీఆర్ డిగ్రీ కళాశాల నందు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా బజాజ్ ఫిన్ సర్వ్ సంస్థ డిగ్రీవిద్యార్థులకు గత నెలరోజులుగా జరుగుతున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం గురువారం తో పూర్తి అయినట్లు ప్రోగ్రామ్ ఇన్చార్జి రామకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బజాజ్ ఫిన్ ప్రోగ్రామ్ ద్వారా బ్యాంకింగ్,ఇన్సూరెన్స్, కమ్యూనికేషన్లతో పాటు స్కిల్ లో తమ కంపెనీ నిపుణులు అవగాహన కార్యక్రమం 96 గంటల పాటు జరిపినట్లు తెలిపారు.విజయవంతంగా శిక్షణా కార్యక్రమం పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం ఉంటుదన్నారు. విద్యార్థులకు ఈ కార్యక్రమం మా కెరీర్ కి చాలా ఉపయోగకరంగా ఉందని,ఈ అవకాశాన్ని అందించిన కళాశాల కరెస్పాన్డెంట్ ఎంవీఆర్ రెడ్డి,ప్రిన్సిపాల్ లక్ష్మిసుధ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.శిక్షణ అందించిన నిపుణులు సుబాష్,శ్రీకృష్ణ, రామక్రిష్ణ,రాధాకృష్ణలకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### పి4 కార్యక్రమంలో పేద కుటుంబాల అభివృద్ధికి సహాయపడాలి

**- మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా**



**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 31 :** జీరో పోవర్టీ–పి4 కార్యక్రమంలో చేరి,పేద కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు సహాయపడాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పిలుపునిచ్చారు.గురువారం మేనకూరు సెజ్ లోని పరిశ్రమల యజమానులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌ను సంపన్నం,ఆరోగ్యవంతం, ఆనందంగా మార్చుదాం! పి 4 కార్యక్రమం ద్వారా కుటుంబాన్ని దత్తత తీసుకోవడం,ఒక కుటుంబానికి దీర్ఘకాలిక మార్గదర్శకత్వం, ఆర్థిక సహాయం అందించి,వారిని స్వయం–సమృద్ధివైపు నడిపించడం,ఇందులో ఆర్థిక సహాయం కంటే ఎక్కువ ఉంటుందన్నారు.విద్య,ఉపాధి, మరియు ఆర్థిక స్థిరత్వంలో వారికి మార్గనిర్దేశం చేయడం ఉంటుందన్నారు.అవసరానికి నిధులు సమకూర్చడం, దీర్ఘకాలిక నిబద్ధత లేకుండా,వ్యక్తిగత, కుటుంబ లేదా గ్రామ స్థాయిలో ఒక నిర్దిష్ట అవసరాన్ని తీర్చడానికి ఒకేసారి ఆర్థిక సహాయం అందించడం.ఇందులో పిల్లల విద్య, చిన్న వ్యాపారానికి మద్దతు ఇవ్వడం, లేదా గ్రామంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం వంటివి ఉంటాయని వివరించారు. జరిగింది.ఈ కార్యక్రమంలో మేనకూరు సెజ్ కమీషనర్ డాక్టర్ కన్నలి తిరుపాల్,సెజ్ బిల్ కలెక్టర్ శ్రీనివాసులు,పలు కంపెనీల హెచ్‌ఆర్‌లు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు

## సిబ్బందికి అవగాహన సదస్సు



**పలమనేరు,పెన్ పవర్, జూలై 31 :** పలమనేరు మలేరియా సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్యకేంద్రం నందు ఏఎన్ఎంలకు, పంచాయతీ సెక్రెటరీలకు మరియు ఆశా కార్యకర్తలకు వాటర్ బార్న్ డిసీజెస్ గురించి మరియు వెక్టార్ బార్న్ డిసీజెస్ గురించి, ఫుడ్ బార్న్ డిసీజెస్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి హాజరైన జిల్లా వైద్యాధికారి సాలె వేణుగోపాల్ మాట్లాడుతూ.. వాటర్ బార్న్ డిసీజెస్, టైఫాయిడ్,పచ్చకామర్లు మొదలైన వ్యాధులు రాకుండా ఉండాలంటే గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంక్ ను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలన్నారు.త్రాగునీటిని కాచి చల్లార్చి తాగడం వలన వాటర్ బార్న్ డిసీజెస్ నుంచి రక్షణ పొందవచ్చునని, ఇంకా వెక్టార్ బార్న్ డిసీజెస్ మూడు రకాల దోమలు అనగా ఎన్నాఫిలిస్ దోమ ద్వారా మలేరియా జ్వరం ద్వారా ఏడిస్ ఈజిప్ట్ దోమ ద్వారా డెంగ్యూ జ్వరము మరియు చికున్ గున్యా జ్వరం క్యూలెక్స్ దోమ ద్వారా బోదకాలు మెదడువాపు జ్వరం వస్తాయి.కాబట్టి పైన తెలిపిన జ్వరాలు రాకుండా ఉండాలంటే దోమల యొక్క లార్వాలను గుర్తించి సెవెన్ డేస్ సైకిల్ను బ్రేక్ చేయడం ద్వారా దోమల వృద్ధిని అరికట్ట వచ్చునన్నారు.డ్రైడే ఫ్రైడే సమర్థవంతముగా చేయడం ద్వారా అనగా మంచినీటి నిల్వలు మరియు మురికినీటి నిల్వలలోని దోమల లార్వాలను గుర్తించి తొలగించడం ద్వారా పై మూడు రకాల దోమలను అరికట్టి ఐదు రకాల జ్వరాలు రాకుండా చూడవచ్చు నన్నారు.ఫుడ్ బార్న్ డిసీజెస్‌లో వేడిగా ఆహార పదార్థాలను తినవలెనని,పాత్రలకు మూతలను వేసి ఉంచవలెనని, నిల్వ ఉన్న పదార్థాలను పారబోయవలెనన్నారు. ఈ సమావేశంలో ఏఎన్ఎంలు ఆశాలు గ్రామాల్లో తిరిగినప్పుడు ప్రజలకు పై వ్యాధుల గురించి అవగాహన కల్పించ వలసినదిగా జిల్లా మలేరియా అధికారి ఆదేశించినారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్,ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిని అనౌకి, పంచాయతీ కార్యదర్శులు కార్యదర్శులు,ఏఎన్ యంలు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 31 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.ం

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సుదర్శన హోమం





**గాజువాక: పెన్ పవర్, జూలై 31:**జీవీఎంసీ 65వ వార్డు గాజువాక గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు శ్రావణమాసం గురువారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైన శ్రీ సుదర్శనుల తిరునక్షత్ర మహోత్సవ సందర్భంగా ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో సుదర్శన హోమం అభిషేకం ప్రత్యేక పూజలు వేద పండితులు మంత్రోచ్చాలతో అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూ ధర్మ రక్షణ సమితి అధ్యక్షురాలు కొత్తలంక భువనేశ్వరి శర్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ముఖాన వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయాలలో గరుడాద్రి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటి అని అన్నారు. స్వామివారికి సుదర్శన హోమం అభిషేకాలు చేయడం ద్వారా భక్తులకు, గ్రామానికి ఎంతో శుభదాయకమని అన్నారు. వెంకటేశ్వర స్వామి కురిపిన వారికి కోరిన కోర్కెలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లాభాల భవాని ప్రసాద్, ఉషారాణి, హిమజ, చిట్టమ్మ, సత్యవతి, నాగమణి, చిన్నమ్మలు, పెంటకోట రాజు, సంతోష్ మరియు భక్తులు పాల్గొన్నారు

# ఉధృతంగా ప్రవహిస్తున్న ఉబ్బెంగుల గెడ్డ - ప్రజల కష్టాలు వర్ణనాతీతం





- గెడ్డ ఉధృతితో పాఠశాలకు వెళ్ళుటకు ఇబ్బంది పడుతున్న మొంజాగూడ విద్యార్థులు.
- అనారోగ్యం పాలైతే ఆసుపత్రికి వెళ్లాలన్న నరకయాతన.
- నిత్యవసర సరుకుల కొరకు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు మండల కేంద్రానికి వెళ్లాలంటే ద్విచక్ర వాహనాలు కావడి చేయాల్సిందే.
- వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని వేడుకోలు.
- ఉబెంగుల, దొరగూడ గ్రామస్తులు వి గురుమూర్తి, వీ నిరీక్షణ వి సుబ్బారావు, సురేష్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 31.**ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. వరద ఉధృతికి గిరిజనులు గెడ్డ దాటలేక నాన్న అవస్థలు పడుతున్నారు. గిరి ప్రజలు మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళలన్నా, నిత్యవసర సరుకులకు వెళ్ళలన్నా ప్రాణాన్ని ప్రాణంగా పెట్టి గెడ్డ దాటల్సిందే. వరద ఉద్ధృతితో తీవ్ర అవస్థలు పడుతున్నామని, వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా గిరి ప్రజలు. వివరాల్లోకెళితే.. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలం మారుమూల లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో గల ఉబ్బెంగుల గెడ్డ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పొంగి ప్రవహిస్తుంది. దీంతో ఉబ్బెంగుల, దొరగూడ గ్రామస్తులతో పాటు మొంజగూడ విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతూ నరకయాతన అనుభవిస్తున్నారు. మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో వెళ్లాలన్న, నిత్యవసర సరుకులు కొరకు వెళ్లాలన్నా గెడ్డ ఈదాల్సిన పరిస్థితి. ద్విచక్ర వాహనాలను కావడి చేసి గెడ్డ దాటిస్తున్నారు. ఆయా గ్రామస్తులకు అనారోగ్యం వస్తే గెడ్డ దాటించడానికి వారు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. ఈ నేపథ్యంలో బుధవారం ఉబ్బెంగుల, దొరగూడ గ్రామస్తులు వి గురుమూర్తి, వి నిరీక్షణ, బి సుబ్బారావు, లక్ష్మణ్, సురేష్ లు పాత్రికేయులతో మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న తమ గ్రామంలో వంతెన నిర్మాణం చేపట్టలేదని, వర్షాకాలం మొదలైంది అంటే చాలు జల దిగ్బంధంలోనే తమ గ్రామాలు చిక్కుకొని ఉంటున్నాయని అన్నారు. మొంజగూడ గ్రామ విద్యార్థులు గెడ్డ పొంగి ప్రవహిస్తుండడంతో ఉబ్బెంగుల పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు గ్రామాల్లో సుమారు 300 మంది నివసిస్తున్నప్పటికి వంతెన సౌకర్యం లేకపోగా తమ గ్రామ ప్రజలు ఆసుపత్రికి వెళ్లాలన్న, మండల కేంద్రానికి వెళ్లాలన్న అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని గెడ్డలో ఈదుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, తమ గోడు ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేకమార్లు గెడ్డలో మూగ జీవాలు కొట్టుకుపోయాయన్నారు. వాగులు గెడ్డలు పొంగి ప్రవహిస్తుండడంతో జనజీవనం స్తంభించి పోయాయన్నారు. వంతెన



నిర్మాణం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని, తక్షణమే వంతెన నిర్మాణం చేపట్టి రహదారి సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## వివాదాలు లేని ఆక్రమిత ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ






- రీసర్వే ప్రక్రియలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల నిర్ధారణపై ప్రత్యేక దృష్టి
- రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం
- రీసర్వే పనులు సమర్ధ వంతంగా పూర్తిచేయాలి
- క్రమబద్ధీకరణకు అర్హులైన వారికి పట్టాలు ఇవ్వండి
- ఆర్.గోవిందరావు, అడిషనల్ డైరెక్టర్ సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జులై 31. :**రెవెన్యూ సంబంధ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపట్టాలని సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు సూచించారు. కలెక్టరే ట్‌లో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తో కలిసి అందరికీ ఇండ్లు, రీ సర్వే, ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణ, పీజీఆర్ఎస్, ఎస్సీ బర్రియల్ గ్రౌండ్స్ , కుల ధృవీకరణ పత్రాల జారీ తదితర అంశాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం వివిధ శాఖల అధికారులతో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూముల రీసర్వేను వేగవంతం చేసేందుకు గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లు, డిప్యూటీ తహాశీల్దార్లు మరింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు. అలాగే రీసర్వే ప్రక్రియలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల నిర్ధారణపై ప్రత్యేక దృష్టి సారిం చాలన్నారు. అలాగే 2027 డిసెంబరు నాటికి భూముల రీసర్వే ప్రక్రియ పూర్తికావాలనేది ముఖ్యమంత్రి ఆదేశమని, ఆ లక్ష్యంతో అందరూ పనిచేయాలన్నారు. అలాగే మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థతో వచ్చిన వినతులను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాల న్నారు. సమస్య పరిష్కారం కాకపోతే దానికిగల కారణాలను అర్జీదారునకు క్షుణ్ణంగా వివరిం చాలని కోరారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన సమ స్యల పట్ల అధిక ప్రాధాన్యత కల్పించి పరిష్కారం చేయాలన్నారు.జిల్లాలో ప్రతి పేదవానికి సొంతిల్లు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఇళ్లు లేని వారిని గుర్తించి అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వివిధ శాఖల సమన్వయంతో పేదవారి సొంతిం టి కలను నెరవేర్చాలన్నారు. తహాశీల్దార్లు తప్పకుండా లే అవుట్ లను పరిశీలించాలని అన్నారు. ఇప్పటి వరకు ఎటువంటి ఇంటి నిర్మాణం చేపట్టకపోతే వారికి 3 సెంట్లు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా వివాదాలు లేని ఆక్రమిత ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ పై ప్రజలలో ఎక్కువగా అవగా హన కల్పించి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. ఆక్రమిత ప్రభుత్వ భూమిలో ఇల్లు తప్పక నిర్మించి ఉండాలని ఆయన అన్నారు. ఇది ప్రజల సంక్షేమ కార్యక్రమమని, దీనివలన ప్రజల ఆస్తుల విలువ పెరుగుతుందని ఆయన చెప్పారు. కుల ధృవీకరణ పత్రం అందరికీ మంజూరు చేయాలని కోరారు. భూ హక్కు పుస్తకాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పాతది తీసుకొని కొత్తది అందించాలని సూచించారు. ఎస్సీ బర్రీయల్ గ్రౌండ్స్ కోసం స్థలాలు పరిశీలిం చి మంజూరు చేయాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ వ్యవస్థ, ప్రజలకు అందిస్తున్న సేవలు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఎం.జా హ్నవి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వై. సత్యనారాయణ, కెఆర్సిసి డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, ఆర్డీవో అయేషా, ఏ డి సర్వే గోపాల రాజా, ల్యాండ్స్ సెక్షన్ సూపరింటెండెంట్ రత్నం, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ వాసు నాయుడు, కలెక్టరేట్ ఏవో విజయ కుమార్, మండల తహాశీల్దార్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దూర విద్యా డిగ్రీ, పీజీ కోర్సులకు ప్రవేశాలు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 31:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు లోని ఆంధ్రా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (దూరవిద్యా కేంద్రం) ద్వారా 2025-2026 విద్యా సంవత్సరానికి డిగ్రీ మరియు పీజీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనముచిట్టబ్బాయి ఒక ప్రకటనలో తెలిపారు. దూరవిద్య ద్వారా అందుబాటులో ఉన్న డిగ్రీ కోర్సుల్లో బిఎ, బి.కామ్,బి. ఎస్సి గ్రూపులు ఉన్నాయి. అలాగే పీజీ కోర్సుల్లో ఎంఎ, ఎం.కామ్, ఎం.ఎస్ సి, ఎంసిఎ మరియు ఎంబీఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు పూర్తిగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. ఈ విద్యా సంవత్సరానికి ఆసక్తిగల విద్యార్థినీ విద్యార్థులు వెంటనే ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభించి ప్రవేశం పొందగలరు. దరఖాస్తు చేసుకునే ఆఖరి తేదీ: 15.09.2025.ఇతర వివరాలకు కళాశాల దూర విద్యా కేంద్రాన్ని సంప్రదించవలసిందిగా ప్రిన్సిపల్ సూచించారు. మరింత




సమాచారం కోసం 9441415881 నెంబర్‌కు సంప్రదించవచ్చు.

## ముస్లిం మైనారిటీ మరియు క్రిస్టియన్ నాయకులతో ఆత్మీయ సమావేశం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 31 :**విశాఖపట్నంలో తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ముస్లిం మైనారిటీ మరియు క్రిస్టియన్ నాయకులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొ రేషన్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా షేక్ మస్తాక్ అహ్మద్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా ఏ విధంగా అప్లై చేసుకోవాలో విశాఖలో ఉన్న స్థానిక ముస్లిం మైనారిటీ ప్రజలతో చెప్పడం జరిగింది రాష్ట్ర కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునా యుడు మైనార్టీల పక్షపాతి అని మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనార్టీలకి చేయూత ఇచ్చే విధంగా. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లోన్లు ఇచ్చే విధంగా ముందుకు వచ్చారని. ప్రజలు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఈ కుటుంబ ప్రభుత్వం వచ్చి ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సుపరి పాలన తొలి అడుగు కింద వారు మైనారిటీ సోదరులకు ఈ ఏడాది ప్రభుత్వం వచ్చిన దాంట్లో అటు ముస్లిమ్స్ గాని ఇటు క్రిస్టియన్స్ గాని ఏ విధంగా నారా చంద్రబాబు నాయుడు గారు నేతృతంలో ఉన్న ప్రభుత్వం వల్ల అభివృద్ధికి సంక్షేమం కోసం పాటుపడుతుందో వివరించడం జరిగింది రాబోయే రోజుల్లో ముస్లిం గాని క్రిస్టియన్స్ గాని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అబ్దుల్ చిన్న రెహమాన్, రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ మ్మద్ జాఫ్రూపల్లాహ్, రాష్ట్ర మైనారిటీ సెల్ సెక్రెటరీ అబ్దుల్లా అనీఫ్, సలీం, విశాఖ పార్లమెం టరీ మైనారిటీస్ అధ్యక్షులు షేక్ రహమతుల్లా, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, విశాఖ పార్ల మెంటరీ క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్ ఊరుకుంట డేవిడ్ ,కలిశా, మహమ్మద్ ఇలియాజ్, రఫీ, యాసీన్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు